## 3వ అధ్యాయం

# సరిగ్గా కొనసాగించటం

కొన్ని సంవత్సరాలుగా అనేక విధానాలలో నాకు తెలియకుండానే ఏ లక్ష్యాన్నైతే నేను అనుసరించాలని దేవుడు కోరుకుంటున్నాడో ఆ లక్ష్యానికి అనగా శిష్యులను తయారుచేయుట అనే లక్ష్యానికి వ్యతిరేకంగా పనిచేస్తూ వచ్చాను. కాని క్రమంగా పరిశుద్ధాత్ముడు తన కృపతో నేను చేసిన తప్పులు తెలుసుకునేలా నా కళ్ళు తెరిచాడు. నేను నేర్చుకున్నది ఒకటి ఏమిటంటే: దేవునివాక్యం గురించి నేను తెలుసుకున్న ప్రతి అంశం గురించి ప్రశ్నించుకోవాలి. తక్కిన వాటికన్నా మన సాంప్రదాయాలు, దేవుడు చెప్పినవాటిపట్ల మనకు గ్రుడ్డితనాన్ని కలుగచేసాయి. మన సాంప్రదాయాల గురించి మనం చాలా గర్వపడుతూఉంటాం. ఇతర క్రైస్తవులకన్నా సత్యాన్ని గూర్చిన గొప్ప గ్రహింపు గల మేధస్సుల సంఘంలో ఒక సభ్యుడిగా ఉన్నామనే నిశ్చింతను కలిగి ఉంటాం. ఇది చాలా విచారకరం, ఒక బోధకుడు చాలా వ్యంగంగా ఇలా అన్నాడు, ఈనాడు ప్రపంచమంతటా క్రైస్తవులలో 32,000 శాఖలు ఉన్నాయి. "ఒక సరైన శాఖలో సభ్యుడిగా ఉండటం ఎంత అదృష్టం కాదంటారా?"

మన యొక్క గర్వమున బట్టి దేవుడు మనలను దూరంగా ఉంచుతున్నాడు, ఎందుకంటే ఆయన గర్విష్టులను అణగద్రొక్కువాడు. మనం ఏదైన పురోభివృద్ధిని సాధించాలంటే మరియు యేసుక్రీస్తు ఎదుట సిద్ధమనస్కులై నిలబడాలంటే, మనలను మనం తగ్గించుకోవటం చాలా అవసరం. అటువంటివారికే దేవుడు తన కృపను అనుగ్రహిస్తాడు.

## సంఘకాపరియొక్క పాత్రను గూర్చిన విశ్లేషణ

శిష్యులను తయారు చేయాలనుకునే ఒక సేవకుడి లక్ష్యం, అతను చేసే పరిచర్య కంతటికి ఒక రూపాన్ని ఏర్పరుస్తుంది. అతడు తనకు తాను ఈ ప్రశ్న వేసుకుంటూఉండాలి, యేసు ఆజ్ఞలన్నిటిని పాటించేవారిగా శిష్యులను తీర్చిదిద్దటంలో నేను చేస్తున్న పని ఏవిధంగా సహాయపడుతోంది?" ఈ సాధారణ ప్రశ్న మనం నిజాయితీగా వేసుకున్నచో మనం చేపట్టుతున్న అనేకమైన కార్యక్రమాలలో అనవసరమైనవాటిని ఎన్నో తొలగించవచ్చు.

సంఘ పెద్ద/కాపరి/నాయకుడు యొక్క పరిచర్యను గురించి ఆలోచిద్దాం,[8] ఒకవ్యక్తికి కేటాయించబడిన పరిచర్య అతనిని ఒక ప్రత్యేకమైన సంఘానికి చెందినవానిగా చూపెడుతుంది. అతడు యేసు ఆజ్ఞలన్నిటినీ పాటించెడి శిష్యులను తయారు చేయబోతుండగా, అతనికున్న

[8] పాస్టరు అనబడే వ్యక్తి (గ్రీకు లో పామేన్ (poimain) అనగా కాపరి అని అర్థం) ఒక సంఘ పెద్దతో సమానుడు (గ్రీకులో సంఘపెద్దను ప్రెస్బ్యుటొరస్ (presbuteros), మరియు అధ్యక్షుడితో సమానుడు (దీనికి సమానమైన గ్రీకు పదం ఎపిస్కోపస్ (episkopos), ఇంగ్లీషు బైబిలు (KJV) లో ఇది బిషప్ గా తర్జుమా చేయబడింది. ఎఫెసీ లోని సంఘ పెద్దలతో (presbuteros) దేవుని సంఘమును కాయుటకు (poimain) (తరువాయి భాగం పక్క పేజీ లో చూడుము)

ప్రధానమైన భాధ్యతలలో ఒకటి ఏదైఉంటుంది? అని ప్రశ్నిస్తే, అప్పుడు సహజంగా మన మనస్సులో 'బోధన' అనే జవాబు తట్టుతుంది. బోధన విధానం ద్వార శిష్యులను తయారు చేయవచ్చు అని యేసు చెప్పాడు (మత్తయి 28:19-20). ఒకసంఘ కాపరి/పెద్ద/నాయకుడు వీరిలో ఒకరిగా ఉండటానికి కావలసిన అర్హత ఏమిటంటే, అతడు "బోధింపతగినవాడుగా" ఉండాలి (1తిమోతి 3:2). "వాక్యమందును, ఉపదేశమందును ప్రయాసపడువారిని రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను (1తిమోతి 5:17)."

కనుక ఒక పాస్టరు ఈ ప్రశ్నను తనకు తాను వేసుకుంటూ తను చెప్పే ప్రతి ప్రసంగాన్ని పరీక్షించుకోవాలి, "శిష్యులను తయారు చేసే కార్యమును నెరవేర్చుటలో నేను చెప్పిన ప్రసంగం ఎంతవరకు దోహదపడింది?"

ఒక పాస్టరు తను ఆదివారం మరియు వారం మధ్యలో మాత్రమే ప్రజలకు ఉపదేశిస్తుంటే, బోధనా విషయంలో అతని బాధ్యతను నెరవేర్చినట్లా? ఒకవేళ అతను ఆవిధంగా తలస్తున్నట్లైతే బోధనా విషయంలో అతని బాధ్యత **మొదట** అతను జీవించే జీవితం మరియు అతను చూపెట్టే మాదిరి ద్వార నెరవేర్చబడాలి అని సూచిస్తున్న లేఖనములలోని సత్యాన్ని అతడు విస్మరిస్తున్నాడు. అతని అనుదిన జీవితం చూపించే మాదిరి అతని బహింగ పరిచర్య ద్వార వృద్ధి చేయబడుతోంది. అందుకనే ఒక సంఘ కాపరి/పెద్ద/నాయకుడికి ఉండవలసిన లక్షణాలు , ఒక వ్యక్తి యొక్క ప్రవర్తన లేదా అతని జీవనశైలి మీద అతను చేసే ప్రసంగాల కన్నా ఎక్కువ ప్రభావం చూపిస్తాయి. 1 తిమోతి 3:1-7 లోవ్రాయబడిన ఒక అధ్యకుడికి ఉండవలసిన పదిహేను నియమాలలో పదునాలుగు అతని శీలమునకు సంబంధించినవి కాగా, అందులో ఒకటి మాత్రం అతని బోధనా సామర్థ్యంనకు సంబంధించనదైఉంది. తీతుకు 1:5-9లో సంఘపెద్దల గురించి వ్రాయబడిన పద్దెనిమిది నియమాలలో పదిహేడు అతని శీలమునకు సంబంధిచినవి కాగా వాటిలో ఒక్కటి మాత్రమే అతని బోధన సామర్థ్యం గురించి వ్రాయబడినది. పౌలు తిమోతికి మొదట ఈ విధంగా గుర్తుచేస్తున్నాడు నీ మాటలలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు ***మాదిరిగా*** ఉండుము" (1 తిమోతి 4:12). ఆ ***తరువాత*** అతను అంటున్నాడు నేను వచ్చు వరకు చదువుట యందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము. ఆ విధంగా తిమోతి స్వభావమును గూర్చిన మాదిరి, దానికున్న గొప్ప ప్రాముఖ్యతను తెలియజేస్తూ అతని బహిరంగ పరిచర్యకు ముందే చెప్పబడింది. పేతురు కూడా ఈ విధంగానే వ్రాసాడు

తోటిపెద్దను క్రీస్తు శ్రమలనుగూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు

---

పరిశుద్ధాత్ముడు అధ్యక్షులనుగా (episkopos) ఏర్పాటుచేయును అని పౌలు సెలవిస్తున్నాడు (అపొ 20:28). అతడు సంఘ పెద్ద (presbuteros) మరియు అధ్యక్షుడు(episkopos) అనెడి పదాలను తీతుకు 1:5-7లో కూడా ప్రస్తావించాడు. పేతురు కూడా సంఘ పెద్దలను (presbuteros) సంఘమును కాయుటకు (poimain) ప్రోత్సహించాడు (1 పేతురు 5:1-2). బిషప్ అనెడి వ్యక్తి (episkopos నుండి తర్జుమా చేయబడిన ఇంగ్లీషు బైబిలు KJV లోని పదం) పాస్టరుకు లేదా సంఘ పెద్దకు పై అధికారిగా ఉండి అనేక సంఘాలను పర్యవేక్షిస్తు ఉంటాడు. ఈ పదవి మానవ కల్పితం.

మహిమలో పాలివాడనునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను. బలిమిచేత కాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వక ముగాను, దుర్లాభాపేక్షతో కాక, సిద్ధమనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పైవిచారణచేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక ***మందకు మాదిరులుగా ఉండుడి*** థ(1 పేతురు 5:1-3).

మనలను మనం ఉపేక్షించుకొని క్రీస్తును వెంబడించ వలెనని చెబుతూ ఎవరు మనలను ప్రేరేపిస్తున్నారు? ఎవరి ప్రసంగాలనైతే మనం మెచ్చుకొనుచున్నామో వారా లేక ఎవరి జీవితాలను చూసి మనం శ్లాఘిస్తున్నామో వారా? సమర్పణలేని మెత్తటి స్వభావంగల పాస్టరులు ఎవ్వరినీ తమ సిలువ ఎత్తుకొని క్రీస్తును వెంబడించేలా ప్రేరేపించలేరు, ఒకవేళ అటువంటి పాస్టరులు క్రీస్తుకు సమర్పించుకోవటం గూర్చిన సందేశాన్ని ఎప్పుడో ఒకసారి ఆ సందర్భాన్నిబట్టి చెబుతున్నట్లైతే, వారు ఆ విషయాన్ని సామాన్యమైనదిగా అస్పష్టంగా చెబుతుంటారు. లేనిచో వారి శ్రోతలువారి నిజాయితీని గురించి ప్రశ్నించే అవకాశంఉంది. ***గతంలోని అనేకమంది ప్రఖ్యాతి గాంచిన క్రైస్తవ నాయకులు వారు చేసిన ఉపన్యాసాల వల్ల గుర్తుకు రారు కాని వారు చేసిన త్యాగాలను బట్టివారు గుర్తుకు వస్తారు***. వారు గతించిపోయిననూ వారి మాదిరికరమైన జీవితాలు మనలను ప్రభావితం చేస్తుఉంటాయి.

ఒక పాస్టరు యేసుకు నిజమైన శిష్యుడిగా ఆయనపట్ల తన విధేయతను మాదిరిగా చూపకపోయినట్లైతే, అతడు తన ప్రసంగాల ద్వార సమయము వృధా చేసుకుంటున్నాడు అని చెప్పవచ్చు. కాపరులారా! మీరు చూపే మాదిరి జీవితం మీరు చెప్పే ప్రసంగాలకన్నా పదిరెట్లు ప్రభావం చూపిస్తాయి. నిన్ను నీవు ఉపేక్షించుకొని క్రీస్తును వెంబడించటం ద్వార ఇతరులు కూడా తమ్మును తాము ఉపేక్షించుకొని క్రీస్తును వెంబడించులాగున వారిని ప్రభావితం చేస్తున్నారా?

***ఒక పాస్టరు ఆదివారపు ఉదయకాలమున మాత్రమే మాట్లాడు ప్రసంగీకుడిగా ప్రజలు ఎరిగి ఉండగా ఆయన ఏ విధంగా తన మాదిరికరమైన జీవనశైలి ద్వార వారిని ప్రభావితం చేయ గలడు***? వారు తమ విద్యుక్తధర్మంగా చర్చిలో నుండి నిష్క్రమిస్తున్నప్పుడు, ఆ అయిదు సెకండుల కరచాలన సమయములో మాత్రమే పాస్టరును దగ్గరగా చూడగలరు. ***బహుశా ఈ ఆధునిక దినాలలో కాపరి యొక్క మాదిరికరమైన జీవితం సముచితంగా లేదేమో.***

## ఆదివారపు ఉదయకాల ప్రసంగం

ఒక పాస్టరు బోధనా విషయంలో తన పటఉన్న బాధ్యత, ***ప్రతివారం తనుఇచ్చే బహిరంగ ఉపన్యాసాల***లో ఒకటై ఉన్నదని అతడు తలంచినచో, అతడు మరియొక తప్పుడు భావనను కలిగి ఉన్నాడు. యేసు తాను చేసిన ఉపదేశ పరిచర్యలో బహిరంగ ప్రసంగాలు

ఉండటమే కాదు (చాలాసందర్భాల్లో ) అవి చిన్నవిగా ఉంటాయి. వాటితో పాటు వ్యక్తిగత సంభాషణలు కూడ ఉండేవి. వాటిని తెలుసుకోవాలనే జిజ్ఞాస కలిగిన ఆయన శిష్యులు అడుగుతూవుండేవారు. అంతేకాక ఆ సంభాషణలు వారంలో ఓ రోజు చర్చి ప్రాంగణంలో గడిపే ఒక అరగంట సమయము వరకే పరిమితం కాలేదు. సముద్రతీరం గుండా వెళుచున్నప్పుడు, గృహములలో గడిపినప్పుడు, కాలిబాటన నడుస్తున్నప్పుడు కూడా ఆ సంభాషణలు జరిగేవి. ఎందుకంటే మిగిలిన జీవితాన్ని ఆయన పూర్తిగా తన శిష్యులతోనే గడిపేవాడు. ఆ తరహా బోధనా పద్ధతినే అపొస్తలులు కూడ అవలంభించారు. పెంతుకోస్తు దినము తరువాత ఆ పన్నెండుమంది శిష్యులు దేవాలయములోను ***ఇంటింటను***" బోధించుచు వచ్చిరి (అపొ 5:42). ప్రతి దినం విశ్వాసుల సముదాయంతో వారు పరస్పర సంబంధం కలిగివుండేవారు. అదే విధంగా పౌలు కూడ "బహిరంగముగాను, ***ఇంటింటను***" బోధించుచూ వచ్చెను (అపో 20:20).

నీవు ఒక పాస్టరు అయిఉండినచో, నీ పరిచర్యను యేసు మరియు అపొస్తలులు చేసిన పరిచర్యతో పోల్చు కుంటూ ఉండవచ్చు. నీవు చేస్తున్నదేమిటి. నీ పట్ల దేవుని ఉద్దేశ్యము ఏమిటి, అని బహుశా నీవు ఆశ్చర్యపడుతూ ఉండవచ్చు. నిన్ను పాటించమని బోధించిన కొన్ని వందల సంవత్సరాల సంఘ సాంప్రదాయాలను నీవు అవలంభిస్తున్నావా? నీవు ఆవిధంగా ఆశ్చర్య పడుతున్నట్లైతే అది మంచిది, చాలా ***చాలా*** మంచిది. సరైన దిశలో వెళ్ళటానికి ఇది తొలిమెట్టు.

ఇంకా ఎక్కువగానే నీవు ఆలోచించి వుండవచ్చు. బహుశ నీలో నీవు ఇలా అనుకుంటావు, "అటువంటి పరిచర్య కావాలంటే నేను ఎక్కడ వెతకాలి? ప్రజలకు ఇంటింటా బోధిస్తూ లేదా నా దినచర్యలో వారిని కూడా కలుపుకుంటూ ఆవిధంగా నా మాదిరి కరమైన జీవన విధానం ద్వార వారిని ప్రభావితం చేసేలా అటువంటి పరిచర్య నాకు కావాలంటే నేను ఎక్కడ కనుగొనాలి?" ఇది చాలా **అద్భుతమైన** ప్రశ్న ఎందుకంటే కాపరి పాత్రను గూర్చిన నేటి అభిప్రాయం లో ఇంకా ఏమైన తప్పులుఉన్నవేమోనన్న ఆలోచనలో నిన్ను నడిపించగలదు.

బహుశా నీకు నీవు ఇలా అనుకొని ఉండవచ్చు "నా సంఘస్తులతో నేను చాలా సన్నిహితంగా జీవిస్తానని నేను అనుకోలేదు. నా వేద పాఠశాలలో నేను నేర్చుకున్నదేమిటంటే, పాస్టరు తన సంఘంలో మరీ సన్నిహితంగా మసలుకోకూడదని. అతడు తన వృత్తిపరమైన గౌరవ మర్యాదలు కాపాడుకోవటం కోసం వారిని కొంచెం దూరంలో ఉంచాలి. వారితో స్నేహపూర్వకంగా ఉండకూడదు,

నేటి ఆధునిక చర్చిలలో ఇటువంటి విషయాలు సర్వ సామాన్యంగా జరుగుతూఉంటాయి. అది ***చాలా*** తప్పని నా ఆలోననుబట్టి తెలుస్తోంది.

యేసు తన శిష్యులతో ఎంతో నన్నిహితంగా వుండేవాడు అని చెప్పవచ్చు. ఎందుకంటే అందరూ భోజనానికి కూడుకున్న సమయమున, ఆయన శిష్యులలో ఒకడు యేసు రొమ్మున ఆనుకొనుచుండెను అని (యోహాను 13 : 23-25)లో ఉంది. ఒకవిధంగా చెప్పాలంటే వాళ్ళందరూ కొన్ని సంవత్సరాలుగా కలిసే జీవించారు.

## పురాతన మరియు ఆధునిక పద్ధతుల మధ్య ఉన్న తారతమ్యము

యేసు ఆజ్ఞకు కట్టుబడి ఆయన చెప్పిన విధంగా శిష్యులను తయారుచేయటం అన్నది ఒక గురిగా పెట్టుకున్నట్లైతే, శిష్యులను తయారుచేయు విషయంలో ఆయన పద్ధతులనే అను సరించటం తెలివైనపని కాదంటారా? ఆయన పద్ధతులు ఆయన పరిచర్యలో చాలా బాగా పనిచేసాయి. ఆయన విధానాలనే అనుసరించిన అపొస్తలుల విషయంలో కూడా అవి బాగా పనిచేసాయి.

మరి అలాగైతే యేసు ఆజ్ఞలన్నిటినీ పాటించే వారి విషయంలో శిష్యులను తయారుచేయు విధానంలో ఈ ఆధునిక పద్ధతులు ఇంకెంత బాగా పనిచేయాలి? ఉదాహరణకు ఆమెరికాలోని క్రైస్తవుల విద్యా విధానాలు చూస్తే అవి క్రైస్తవులమని చెప్పుకునే వారి జీవనశైలిని మరియు క్రైస్తవేతరుల జీవనశైలిని రెండింటిని పోల్చిచూస్తే పెద్దగా వ్యత్యాసము ఉండదని పదేపదే చూపిస్తున్నాయి. లేఖనములను తిరిగి పరిశీలించుటకు కొన్ని ప్రశ్నలు అడుగుటకు సమయం వచ్చింది.

మనకు మనం ఓ ప్రశ్నవేసుకుందాం: ఆది సంఘంలో మందిరాలు, చక్కటి శిక్షణ పొందిన పాస్టరులు, వేదపాఠశాలలు, సంస్థలు, కీర్తనలు, ప్రొజెక్టెరులు, వైర్‌లెస్ మైకులు, సండే స్కూల్ ప్రణాళికలు, యౌవనస్తుల పరిచర్యలు, ఆరాధన గీతములు ఆలపించే బృందం, కంప్యూటరులు, రేడియో-టివి స్టేషనులు, వేలకొలది క్రైస్తవ సాహిత్య గ్రంధాలు, సొంత బైబిలు ఇలాంటివి ఏవీ లేకుండా ఆది సంఘం ఏ విధంగా శిష్యులను తయారుచేయుటలో సఫలీకృతమైంది? ***వారు శిష్యులను చేయుటకు వీటిలో ఒక్కటి కూడ వారికి అవసరం రాలేదు, అప్పుడే కాదు ఇప్పుడు కూడ వాటి అవసరతలేదు. అవి కొంతవరకు సహాయపడవచ్చు కాని వాటి అవసరత మాత్రం లేదు అని చెప్పాలి***. వాస్తవంగా ***వాటిలో చాలావరకు మన పరిచర్యకు అవి ఆటంకాలుగా ఉంటాయి***.

మొదటిగా, ఒక చర్చిని నడుపుటకు వేదపాఠశాలలో లేదా కళాశాలలో బాగా శిక్షణపొందిన వ్యక్తే పాస్టరుగా ఉండాలి, అది చాలా అవసరం అన్న అభిప్రాయం గురించి పరిశీలిద్దాం. ***అది పౌలు విషయంలో పూర్తి విరుద్ధం***. తాను సంఘాలు నాటిన కొన్ని పట్టణాలను విడిచి కొన్ని వారాలు లేదా మాసాలు వెళ్లవలసి వచ్చేది, అటుపిమ్మట ఆ సంఘాలను పర్యవేక్షించటానికి అతడు తిరిగి వచ్చేవాడు (అపొ 13:14; 14:23). దీనిని బట్టి చూస్తే పౌలు ఉండని ఆ సమయములో అనగా దాదాపు కొన్ని వారాలు లేక మాసాల పాటు ఆ సంఘాలు సరైన కాపరిలేక ఉండేవి. పైగా పర్య వేక్షించుటకు నియమించబడినవారిలో అనేకులు యౌవనస్తులైన విశ్వాసులు. వారు తమ కివ్వబడిన పని నిర్వర్తించుటకు కనీసం రెండు లేక మూడు సంవత్సరముల విద్య కూడ లేకుండిరి.

***సంఘ కాపరి/పెద్ద/నాయకుడు తమ పరిచర్యలో శక్తివంతంగా వుండుటకు వారికి రెండు లేక మూడు సంవత్సరముల విద్య అవసరం లేదని బైబిలు మనకు***

**చెబుతున్నది**. ఎవ్వరు కూడ ఈ సత్యానికి వ్యతిరేకంగా తెలివిగా వాదించ లేరు, కాని నేటి ఆధునిక పద్ధతి ప్రతి విశ్వాసికి ఒక సందేశాన్ని పంపిస్తూనే ఉంది. "నీవు ఒక సంఘానికి నాయకుడిగా ఉండాలనుకుంటే నీకు కొన్ని సంవత్సరముల పాటు అభ్యసించటానికి ఒక క్రమబద్ధమైన విద్య అవసరం."[9] ఇది నాయకులను తయారు చేసే విధానాన్ని శిష్యులను తయారుచేసే విధానాన్ని చూపిస్తోంది, ఆ ప్రకారంగా సంఘం వ్యాప్తి చెందటం చూపిస్తోంది. అమెరికన్ కంపెనీలైన ఆవన్ మరియు ఆమ్‌వేలు తమ సిబ్బంది తమ ఉత్పత్తులను అమ్మటం ప్రారంభించక ముందు, వారిని వారి కుటుంబంతో సహా వేరే ఊరికి వెళ్లి అక్కడ 3 సంవత్సరములు శిక్షణ పొందిరమ్మని కోరినట్లైతే, వారు వ్యాపారంలో ఇంకా ఎంత ఎత్తుకు వెళ్లిపోయివుండేవారోనని నేను 'ఆశ్చర్యపోతుంటాను.'

కాని కొందరు అంటారు "పాస్టరు పని చాలా క్లిష్టమైన మరియు ప్రయాసకరమైన పని." సంఘాన్ని చూసుకొనే బాధ్యతను క్రొత్తగా మారిన వ్యక్తికి ఇవ్వకూడదని బైబిలు చెబుతోంది. (1తిమోతి 3:6).

మొదట కొత్తగా మారిన వ్యక్తి గురించిన నిర్వచనమునకు వద్దాం, మన అభిప్రాయము కన్నా పౌలు అభిప్రాయం చాలా భిన్నంగా వుంది. ఎందుకనగా, అతడు సంఘ పెద్ద/కాపరి/నాయకుడు అను పదములకు కొందరిని నియమించాడు, వారు కేవలం కొది క్రిందట విశ్వాసులుగా మారారు.

రెండవది నేటి సంఘ కాపరుల పని చాలా క్లిష్టమైనది మరియు ప్రయాసముతో కూడినది అనుటకు కారణం ఏమిటంటే, మన చర్చి నిర్మాణం మరియు పరిచర్య విధానం, బైబిలు సూచిస్తున్న విధానానికి దూరంగా తొలగిపోయివుంది. వాస్తవంగా మనమే దీనిని చాలా క్లిష్టంగా చేసాం. అసాధారణమైన వ్యక్తులే ఈ విధానానికి తట్టుకోగలరు.

వేదపాఠశాలలో విద్యనభ్యసించని వారు సంఘాన్ని నడపుటను దేవుడు నిషేదిస్తున్నాడు "అని కొందరు అంటారు" "శిక్షణపొందని వారు తమ మందను తప్పుడు సిద్ధాంతంలోనికి నడిపిస్తారు."

ఇది పౌలు అభిప్రాయము ఏ మాత్రము కాదు. వాస్తవమేమిటంటే ఈ రోజులలో వేదపాఠశాలలో శిక్షణ పొంది వచ్చిన పాస్టరులు, కన్యక గర్భము దాల్చుటంనందు విశ్వసించరు, స్వలింగ సంపర్కాన్ని వారు అనుమతిస్తారు, ప్రతి ఒక్కరు ఖరీదైన వాహనములు కలిగి ఉండటం దేవుని చిత్తమని వారు బోధిస్తుంటారు. దేవుడు నరకంలో పడవేయాలనుకున్నవారి గురించి ముందుగానే నిర్ణయించాడని చెబుతుంటారు. క్రీస్తునందు లోబడకపోయిననూ పరలోకమునకు

[9] ఉత్తమ శిక్షణ పొందిన పాస్టర్ల మీద ఉండే నేటి అభిప్రాయం ఒక పెద్ద జబ్బు అయిపోయింది. అనగా జ్ఞానం పొందే కొద్దీ ఆత్మీయ ఎదుగుదల కలుగుతుంది అనే భావం వెలువడుతోంది. మనము అనుకుంటాం, వాక్యం బాగా తెలిసిన వ్యక్తి ఆత్మీయ పరిణితి చెందిఉంటాడని. కాని అది వాస్తవము కాదు. పైగా అతన తన జ్ఞానం బట్టి గర్వపడుతూవుంటాడు. పౌలు ఇలా వ్రాసాడు "మనమందరము జ్ఞానము గలవారమని యెరుగుదుము. జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును" (కొరింథీ 8:1). రెండు లేక మూడు సం॥ శిక్షణ సమయంలో రోజు బోరుకొట్టే బోధలు వింటున్న ఆ వ్యక్తి తాను కూడా ప్రతి వారం బోరు కొట్టే ప్రసంగాలు ఇచ్చేలా తయారు చేయబడుతారు.

వెళ్లవచ్చునని సంకోచము లేకుండా చెబుతుంటారు. నేటి ఆదునిక వేదపాఠశాలలు అప్పుడప్పుడు తప్పుడు సిద్ధాంతాలను ప్రోత్సహిస్తు ఉంటాయి, అందులో అభ్యసించి వచ్చిన పాస్టరులు దీనిని ఇంకాస్త ఎక్కువగా ప్రోత్సహిస్తుంటారు.

సంఘంలోని సామాన్యులు వారి తప్పుడు సిద్ధాంతాలను ఆక్షేపించుటకు భయ పడుతూఉంటారు. ఎందుకనగా వారు బైబిలు కళాశాలలో చదివిన వారని మరియు వారి వాదనను "ధృవపరిచే అనేకమైన వాక్యములను" బైబిలులో చూపించగలరని వారికి తెలుసు. ఆ వ్యత్యాసాలను వాటి పేరుతోటే వారి చర్చి భవనం ముందు ఒక గుర్తుగా ఉంచటం ద్వార కూడ వారు ఆ రీతిగా ప్రకటిస్తూ ఆ విధంగా "తాము ఇతర క్రైస్తవుల వంటివారము కాము" అని ఒక సందేశాన్ని ప్రపంచానికి చాటుతుంటారు. ఇంకాపోతే ఎవ్వరూ వాదించలేని మరియు సమ్మతించలేని వారి సిద్ధాంతాలను ఎవరైన అంగీకరించకపోతే వారికి "సమ్మతించని వాడు" అన్న బిరుదును ఇస్తారు. పట్టాలు కలిగిన అనేకమంది ద్వార ఆ అన్వేషణ ఇంకా కొనసాగుతూనే ఉంది. ***శిష్యులను తయారు చేయబోయే వారు ఒకరి పట్ల ఒకరు ప్రేమగలిగి ఉంటారని ఈ లోకం గుర్తించేలా జీవించే ఈ మాదిరికరమైన జీవితాన్నేకదా యేసు కోరుకునేది?***

ఈనాడు క్రైస్తవులు ఒక ప్రత్యేకమైన సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని సంఘాలను ఎంపిక చేసుకుంటున్నారు. ఏదైన సిద్ధాంతాలను కలిగి ఉండటమే వారికి ముఖ్యమైపోయింది, బైబిలు సూచించే ఒక మార్గదర్శక విధానం విడిచిపెట్టుటయే దీనికంతటికి గల కారణం.

## బైబిలు సూచించే ప్రత్యామ్నాయం

3 సంవత్సరములు విశ్వాసులకు చర్చి బాధ్యతలు అప్పగించే (పౌలు చేసినవిధంగా) విధానాన్ని నేను సమర్థిస్తున్నానా? అవును, అయితే బైబిలు సంఘ పెద్ద/కాపరి/నాయకుడు గురించి బైబిలు సూచించే లక్షణాలు వీరిలో కనబడిన పక్షంలో మాత్రమే మరియు ***బైబిలు సూచించే మార్గదర్శక విధానాలను అవలంభించే సంఘాలను నడిపించే బాధ్యత వారికి అప్పగించ బడినచో దానిని నేను సమర్థిస్తాను***. అసలు చెప్పాలంటే అవి క్రొత్తగా నాటబడిన సంఘాలు అవి మంచి జ్ఞానం అందించే అపొస్తలు వంటి పరిణితి చెందిన దైవసేవకుడి ఆధ్వర్యంలో నడపబడవలెను.[10] ఆ విధంగా క్రొత్తగా నియమించబడే పెద్దలు పూర్తిగా ఏ ఆధారం లేకుండా ఉండరు.

రెండవ విషయం ఆది సంఘాలు చేసినట్లుగా ఒక గృహంలో కూడుకొనవలెనంటే ఆ సంఘం చిన్నదైఉండాలి.[11] ఇలా ఉండటం ద్వార సంఘాలను చక్కగా నడుపుటకు ఆస్కార

[10] పౌలు తిమోతికి మరియు తీతుకు వ్రాసిన పత్రికలలో సంఘాల్లో పెద్దలను/అధ్యక్షులను నియమించమని వారికి వ్రాసాడు. కనుక తిమోతి మరియు తీతుకు ఆ సంఘ పెద్దలకు /అధ్యక్షులకు కొంత కాలము వరకు బోధిస్తూవచ్చారు. పౌలు వ్రాసినట్లుగా "నీవు అనేక సాక్షుల యెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" (2తిమోతి 2:2) ప్రకారం వారు ఆ సంఘ పెద్దలను/అధ్యక్షులను శిష్యులుగా చేయుటకు క్రమముగా వారిని కలుస్తూవుండేవారు.

[11] అపొ 2:2, 46: 5:42; 8:3; 12:12; 16:40; 20:20; రోమా 16:5; 1 కొరంథి 16:19; కొలస్సీ 4:15; ఫిలమోసుకు 1:2; 2 యోహాను 1:10 చూడుము.

ముంటుంది. బహుశా అందుకేనేమో సంఘు పెద్దలకు లేక అధ్యక్షుడికి ఉండవలసిన లక్షణాలలో వారు తమ యింటిని బాగుగా ఏలువారై యుండవలెను అని (1తిమోతి 3:4-5)లో వ్రాయబడివుంది. ఒక చిన్న "విశ్వాస సంఘం నడుపుట అనునది ఒక కుటుంబాన్ని నడపటం కంటే కూడా పెద్ద సవాలేమికాదు.

మూడవ విషయం ఒక సంఘం తప్పనిసరిగా, **బైబిలు** పరమైన సువార్తకు మారుమనస్సు పొందిన వారిని మరియు యేసుకు నిజమైన శిష్యులను కలిగిఉండాలి. మేకవంటివారు గొఱ్ఱెవంటి పాస్టరు పదవికి ప్రయత్నించటం ద్వార తలెత్తే సవాళ్లను ఇది తొలగించి వేస్తుంది.

నాల్గవ విషయం, సంఘ కాపరి/పెద్ద/నాయకుడు యొక్క పరిజ్ఞానంతోకాక వారి పాత్ర గురించి బైబిలు సూచించే విధానాలనే అవలంభించాలి అనగా, ఆధునిక సంఘంలో వారు చేస్తున్నట్లుగా అతి ప్రాముఖ్యమైన, కీలకమైన స్థానాన్ని కలిగివుండకూడదు.[12] దాని బదులుగా సంఘమంతటిలో ఒక పాత్రనే పోషిస్తూ, మాదిరికరమైన జీవితం కలిగి ఒక వినయం కలిగిన సేవకుడిగాఉంటూ శిష్యులను తయారు చేయవలెనన్న లక్ష్యం కలిగి, ఆదివారపు ఉదయ ఆరాధనలో మాత్రమే ప్రసంగించే కాపరిగా కాక యేసు విధానాలను అనుసరించువాడై ఉండాలి.

ఒకవేళ ఆ పరిస్థితి గనుక పాటించగలిగితే, ఆ మూడు మాసముల విశ్వాసులు సంఘాలను ఏలగలరు.

## చర్చి భవనములు

చర్చి భవనముల మాటేమిటి? ఇవి మరియొక ఆధునిక "అవసరత"ను తెలియ జేస్తున్నాయి. ఇవి లేకపోయినను ఆది సంఘాలు ఎంతో బాగా పనిచేశాయి. శిష్యులను తయారు చేసే కార్యంలో ఇవి సహాయపడుతున్నాయా?

నేను పాస్టరుగా ఉన్నప్పుడు నాకు నేను ఒక బ్యాంకుకు మేనేజరుగా, ప్రతినిధిగా ఆర్థికపరమైన ఒప్పందాలు కుదుర్చుకునే వ్యక్తిగ లేక నిధులు సేకరించే వాడిగా భావించేవాడిని. నేను చర్చి భవనం గురించి, లేదా భవనాల కోసం వెతుకుతున్నట్లుగా, పాత భవనాలు పునః

---

[12] పౌలు వ్రాసిన పత్రికలు సంఘ పెద్దలకు మరియు అధ్యక్షులకు కాక, ప్రతి ఒక్కరిని ఉద్దేశించి వ్రాయబడినవన్న సంగతి మనకందరికీ తెలుసు. సంఘాలకు వ్రాసిన తన పత్రికలలో కేవలం రెండు మాత్రమే సంఘ పెద్దలకు/పాస్టరులకు/ అధ్యక్షులకు వ్రాయబడినవి. ఒక సంధర్భంలో సంఘ పెద్దలను కేవలం సంబోధనలో మాత్రమే చేర్చాడే, అనగా పౌలు వారిని విస్మరించాడు అని వారు అనుకోకూడదు అన్న ఉద్దేశ్యంతో వారిని గురించి ముందుగా ప్రస్తావించాడు (ఫిలిప్పీ 1:1). మరొక సందర్భంలో సేవకుల జాబితాలో పాస్టరులను చేర్చాడు (ఎఫెసీ 4:11-12). ఈ విషయంలో సంఘ పెద్దల పాత్ర గురించి పౌలు ప్రస్తావించక పోవటం గమనార్హం. మనం అనుకున్నట్లుగా సంఘపెద్దలు ప్రభురాత్రి భోజనం ఏర్పాట్లను చూడటం మరియు విశ్వాసుల మధ్య వచ్చే వివాదములను తీర్చటం లాంటి బాధ్యతలను వారికి అప్పగిస్తున్నట్లుగా పౌలు వారికి కొన్ని సూచనలు ఇస్తున్నాడు. ఇవన్నీ ఏమి చూపిస్తున్నాయంటే ఈ రోజుల్లో పాస్టరులకు/ పెద్దలకు ఉన్న పదవులు ముఖ్యమైన పాత్రలు ఆ రోజుల్లో లేవు.

నిర్మాణము లేదా అద్దె భవనాల గురించి, వర్షం పడుతున్నప్పుడు కారుతున్న ఆ భవనాలను మరమతుచేస్తున్నట్లు, కొత్త భవనాలు నిర్మిస్తున్నట్లు కలలుగనేవాడిని. భవన నిర్మాణానికి మన శక్తిని మరియు సమయమును వెచ్చించాల్సి వస్తుంది. ఈ భవనాల చుట్టూ నా ఆలోచనలు ఎప్పుడూ ఉండటానికి కారణమేమిటంటే, నేను కుడా ఇతర పాస్టర్లలాగే సంఘస్థులు కూడుకోవటానికి ఒక చర్చి భవనం లేకపోతే మనం విజయం సాధించలేము అన్న అభిప్రాయములో ఉండేవాడిని.

అంతేకాక భవన నిర్మాణానికి చాలా డబ్బులు ఖర్చవుతాయి. (అమెరికాలో కొంతమంది సంఘస్థులు వారి చర్చి నిర్మాణానికి వేలాది డాలర్లు ఖర్చుచేస్తారు). భవనాలు నిర్మించాలన్న నా స్వప్నాలు నిజమయ్యాక, ఇక వాటమీద తీసుకున్న అప్పు చెల్లించబడే రోజుగురించి కలలు గనటం ప్రారంభించాను, పరిచర్య నిమిత్తం ఆ డబ్బునంతా వినియోగించాను. నా సంఘస్తులకు మంచి పరిచర్య మరియు ఋణముల నుండి విముక్తి పొందటం లాటి విషయాల గురించి బోధిస్తుంటాను, కాని మేమందరం అప్పుల్లో కూరుకునే సంఘటన మాకు సంభవించింది.

చాలా చర్చిభవనాలు వారంలో ఒక్కసారి లేదా రెండుసార్లు ఓ రెండు గంటలపాటు వాడబడుతాయి. ప్రపంచంలోని ఏ ఇతర సంస్థలు ఈ కొద్దిపాటి సమయంలో వాడబడుటకు భవనాలు నిర్మిస్తాయి? (జవాబు: తప్పుడు మతాలు మరియు ఆరాధనలు అవలంభించే వ్యవస్థలు).

ఇలా డబ్బులు పీల్చిపిండేసే ఈ పరిస్థితి చాలా సమస్యలను కలిగిస్తుంది. ఒక పాస్టరుకు చర్చి భవననిర్మాణానికి చాలా డబ్బులు కావలసివస్తుంది, అప్పుడు ఆ అవసరత అతను చేసే పరిచర్య మీద ప్రభావం చూపిస్తుంది. అతను ధనికులకు లొంగిపోయే శోధనలో పడిపోతాడు. వారు ఏ త్యాగం లేకుండా తరచుగా ఇచ్చేవారు. అతని బోధద్వార ధనికులకు కష్టం కలుగ కూడదనే ఉద్దేశ్యంతో రాజిపడుతు అతనికి అనుకూలంగా ఉండు రీతిలో వాక్యాన్ని మలచుకుంటాడు. డబ్బులు ధారాళంగా ఇచ్చినచో అవి వృద్ధిపొందుతాయి అన్న అంశం మీదే అతని ప్రసంగాలు కేంద్రీ కృతమైఉంటాయి. దానివలన చాలామంది క్రైస్తవులు విశ్వాసులుగా ఉండటానికి కావలసిన ముఖ్యమైన విషయాల గురించి ఆలోచించటం ప్రారంభిస్తారు, అవి 1. దశమభాగం చెల్లించటం(ఇది ఆ సందర్భంలో యేసు చెప్పిన స్వల్పమైన ఆజ్ఞ) 2. చర్చికి హాజరుకావటం (ప్రతి ఆదివారం దశమభాగాలు స్వీకరించబడే చర్చి). ఇదీ వాళ్ల దృష్టిలో శిష్యులను తయారు చేయటం గురించిన దృక్పథం. ఈ రెండింటిని చేసే వ్యక్తులే తన సంఘానికి రావాలని చాలా మంది పాస్టరులు కలలు గంటూఉంటారు. ఒక పాస్టరు తన సంఘస్తులలో సగం మంది ఈ రెండింటిని అనుసరిస్తున్నట్లయితే అతను పుస్తకాలు వ్రాసి తన రహస్యాలను కోట్లాది ఇతర పాస్టరులకు అమ్ముకుంటాడు!

సత్యాలు ఈ విధంగా వెల్లడి చేస్తున్నాయి: ***ఏ సంఘంకూడా తమ చర్చిభవనాన్ని కొన్నట్లుగాని లేక నిర్మించినట్లుగాని అపోస్తలుల కార్యముల గ్రంథములో వ్రాయబడలేదు.***

అధికభాగం విశ్వాసులు క్రమముగా గృహములలో కూడుకున్నట్లుగా ఉంది.[13] భవన నిర్మాణ నిమిత్తం నిధులు సేకరించినట్లుగా ఎక్కడా వ్రాయబడలేదు. చర్చి భవన నిర్మాణం గురించిన ఆదేశాలు పత్రికలలో ఎక్కడా వ్రాయబడలేదు. ఇంకా చెప్పాలంటే క్రైస్తవ్యం మొదలై 300 సంవత్సరములు వరకు చర్చి భవనం నిర్మించాలన్న ఆలోచన ఎవ్వరికీ రాలేదు. ఆ తర్వాత కాన్‌స్టన్‌టైన్ (Constantine) అనబడే రాజు ఉత్తర్వుమేరకు భవననిర్మాణం చేపట్టటం జరిగింది. అంతవరకు చర్చి భవనం లేదంటే ఒక్కసారి ఆలోచించండి. ఆనాడు సంఘం తీవ్రమైన హింసలు ఎదుర్కొన్నప్పటికీ, చర్చి భవనాలు లేకున్నప్పటికీ సంఘం ఎంతో వేగంగా విస్తరించి అభివృద్ధి చెందింది. ఆ తరువాత శతాబ్దాలలో కూడ ఇటువంటి సంఘటనలు అనేకసార్లు జరిగినవి. ఇటువంటి సంఘటన చైనాలో ఇటీవల జరిగింది. బహుశా అక్కడ 10 లక్షలకు పైనే గృహసంఘాలు ఉండవచ్చు.

## ఆదివారం ఉదయం 11 గంటల సమయం అనునది మిక్కిలి ప్రత్యేకించబడిన సమయం

అమెరికన్ చర్చిల నమూనాను అనుకరిస్తూ ఆధునిక చర్చిలో కూడ అన్ని వయస్కుల వారికి తగిన పరిచర్యల నిమిత్తం వేర్వేరు గదులను కలిగి అన్ని సౌకర్యాలతో నిర్మింపబడాలని ఆశిస్తారు. ఆది సంఘంలో పురుషులకు స్త్రీలకు, పిల్లలకు అన్ని వయస్కుల వారికి తగిన ప్రత్యేక పరిచర్యలు ఉన్నట్లుగా వినబడలేదు. ఆ సంఘం ప్రతి విషయములలో ఏకీకృతమైఉండినదే కాని ఏ విషయములో కూడ విభజింపబడలేదు. ఈ ఆధునిక చర్చి నిర్మాణంలో జరుగుతున్నట్లుగా కాక, ఆనాటి సంఘుకూడికలో కుటుంబమంతా కలిసి ఒకటిగా ఉంటూ తల్లిదండ్రుల ఆత్మీయ స్థితి నశించిపోక బలపరచబడుతూ ఉండేది. శిష్యులను తయారు చేయు కార్యంలో చర్చి భవన నిర్మాణం దోహదపడుతున్నదా లేక ఆ కార్యాన్ని ఆటంక పరుస్తున్నదా? చరిత్ర పరంగా చూస్తే ఆ అవసరత లేకుండానే శిష్యులను తయారు చేయు కార్యం ఎంతో గొప్పగా సఫలీకృతమవుతూ వస్తున్నది.

మొదటి మూడు శతాబ్దాలుగా ఆది సంఘం చేస్తునట్లుగా గృహములలో కూడుకుంటూ సంతోషకరమైన భోజనము తింటూ, మంచి ఉపదేశములతో, మంచి పాటలతో మరియు ఆత్మీయ వరములను పంచుకుంటూ దాదాపు మూడు నుంచి నాలుగు గంటలపాటు ఆత్మీయంగా గడుపుతూ విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల నిమిత్తము ఒక స్వచ్ఛమైన వాతావరణం కల్పిస్తుంటారు. ఆధునిక సంఘమునకు హాజరవుతున్నవారు, ఒక థియేటరులో కూర్చున్న ప్రేక్షకులవలె, వేదిక మీద జరుగుతున్న వేడుకను తప్పిపోకుండా వీక్షించుతూ ఒకరి వెనుక ఒకరు కూర్చుండు రీతిగా క్రీస్తు సంఘంలోని సభ్యులు తాము అందరితో పాలుపంచుకుంటున్న వారముగా భావించి ఒకొరికొకరు ముఖాముఖిగా కూర్చునేవారు. అలా అందరూ కలసి సమిష్టిగా భోజనం చేసే వాతావరణం, ఒక స్వచ్ఛతకు పరస్పర అవగాహనకు, మంచి సహవాసానికి

[13] అపొ 2:2, 46; 5:42; 8:3; 12:12; 16:40; 20:20, రోమా 16:5; 1కొరింథీ 16:19; కొలస్స 4:15; ఫిలేమోనుకు 1:2; 2 యోహాను 1:10

దారి తీస్తుంది. ఆధునిక సంఘమును ఈవిధంగా పోల్చలేము. వీరు పాస్టరు సూచనమేరకు ప్రక్క కుర్చీలోఉన్న క్రొత్తవారితో పైపైకి కరచాలనం చేసుకుంటారే తప్ప నిజమైన సహవాసం కలిగిఉండరు.

వారి బోధనలు చాలావరకు ఉత్తర ప్రత్యురాలతో ఉండేవి మరియు సమానుల మధ్య బహిరంగ చర్చలు ఉండేవి, అంతేకాని వింతగొలిపే వస్త్రాధరణతో ఉపన్యసిస్తు అసహజమైన స్వరంతో మాట్లాడుతూ బోరుకొడుతున్న ఓపిగ్గా కూర్చున్న సభ్యతగల ప్రజలకు దూరంగా నిలబడి ప్రసంగించే బోధకులవంటి వారు కారు. పాస్టరులు "ఆ వారపు ప్రసంగానికి సిద్ధపడరు", ఎవరైనగాని (పెద్దలు/కాపరి/నాయకుడు అందరు కలిసి) పరిశద్ధాత్ముడు ఇచ్చే బోధన స్వీకరించేవారు.

ఒకవేళ ఆ గృహం నిండిపోయినప్పుడు సంఘ పెద్దలు ఇంకాస్త పెద్ద భవనం తీసుకోవాలని ప్రయత్నించరు. దానికి బదులుగా రెండు గృహ సంఘాలుగా విభజించటం గురించి ఆలోచిస్తారు. నూతన కూడిక ఎక్కడ జరగాలి ఎవరు దానిని పర్యవేక్షిస్తారు అన్న దానిగురించి పరిశుద్ధాత్ముని చిత్తం కనిపెట్టుతారు. అదృష్టవశాత్తు వారు, క్రొత్తవారి లేదా సంఘ ఎదుగుదల సిద్ధాంతాన్ని ప్రతిపాదించేవారి సిద్ధాంతపరమైన దృక్పథమును నిశితంగా పరిశీలించు నిమిత్తం వారి వివరములను తీసుకోవలసిన అవసరం రాలేదు, వారిలో అదివరకే సేవపట్ల గాఢమైన వాంఛను కలిగిన అధ్యక్షులు ఉండేవారు, వారు శిక్షణ పొందినవారు మరియు వారి సంఘములోని సభ్యులను బాగుగా ఎరిగిఉన్నవారు, ఈ నూతన గృహ సంఘ స్థాపన వలన సువార్త నెరుగని క్రొత్త ప్రదేశమునకు వెళ్ళి అక్కడి అవిశ్వాసులకు, క్రైస్తవులు ఒకరినొకరు ప్రేమించుకొనువారు అని చెప్పుటకు దానిని అచరణలో పెట్టి చూపుటకు ఒక మంచి అవకాశం కలిగింది. అవిశ్వాసులను భోజనానికి పిలిచినంత సులభంగా వారిని కూడికలకు ఆహ్వానించేవారు.

## ఆశీర్వదింపబడిన పాస్టరు

గృహ కూడికలోని సంఘ కాపరి/పెద్ద/నాయకుడు ఎవ్వరు కూడ సేవ పట్లఉన్న ఆ మంటను అనుభవించిఉండరు. ఎందుకంటే ఈ ఆధునిక సంఘాలలో బాగా ప్రాకిపోయిన అనేక కార్యకలాపాలకు సంబంధించిన బాధ్యతలతో మునిగి పోయిఉంటున్నారు గనుక. (అమెరికాలో నెలకు 1,800 మంది పాస్టరులు పరిచర్యను వదిలిపెడుతున్నట్లుగా ఒక నివేదికలో తేలింది). అతనికి కాపుకాయుటకు ఒక చిన్న మంద మాత్రమే ఉండేది. ఒకవేళ అతని మంద అతని ఆర్థిక అవసరతలను తీర్చినట్లైతే, అతని పరిచర్య అతనికి ఒక వృత్తిగా మారిపోయి, ప్రార్థించుటకు, ధ్యానించుటకు, అవిశ్వాసులకు సువార్త ప్రకటించుటకు, పేదలకు సహాయముచేయుటకు, రోగులను దర్శించి వారి కొరకు ప్రార్థించుటకు, అదేవిధంగా తనతోపాటు ఆ పనులన్నీ చేయుటకు శిష్యులను సిద్ధపరుచుటలో తమ విలువైన సమయమును వెచ్చించెదరు.

అతడు తన ప్రాంతంలోని ఇతర సంఘ కాపరి/పెద్ద/నాయకుడు కలసి పనిచేసేవారు. "వారి పట్టణములో ఒక పెద్ద చర్చి కలిగిఉండాలని లేదా తన తోటి పాస్టరుతో "మంచి

యౌవనస్థుల పరిచర్య కొరకు పోటీపడుటకు లేదా ఉత్సాహం గొలిపెడి పిల్లల కార్యక్రమాలు చేయుటకు కష్టపడవలసిన అవసరం లేకుండెను. ఆరాధన గీతములు ఆలపించేవారు ఎంత బాగా పాడారు లేదా పాస్టరు ఏవిధంగా వినోదం పంచుతున్నాడు అని విచారించుటకు ప్రజలు ఆ సంఘకూడికలకు వెళ్లేవారు కాదు. వారు నూతనంగా జన్మించి యేసును మరియు ఆయన ప్రజలను ప్రేమించినవారు. వారు అందరితో కలిసి సమిష్టిగా భోజనం చేయుటకు ఇష్టపడేవారు మరియు దేవుడు తమకు ఇచ్చిన వరములను ఒకరినొకరు పంచుకునేవారు. వారు యేసుకు లోబడి జీవించి, ఆయన తీర్పు కొరకు సింహాసనము ముందు సిద్ధమనస్సుతో నిలబడ్డాలన్నదే వారి గురి అయిఉన్నది. వాస్తవంగా చెప్పాలంటే ఈ గృహకూడికలలోనూ సమస్యలు వచ్చేవి, బైబిలులోని పత్రికలలో వాటిగురించి తెలుపబడ్డాయి. కాని వాటిలో చాలావరకు ఆధునిక సంఘాలకు అంటువ్యాదిలా సోకి, శిష్యులను తయారుచేయు కార్యమునకు ఆటంకం కలిగిస్తున్నాయి. వాటి గురించి ఆది సంఘంలో వినబడలేదు, ఎందుకంటే వారి స్థానిక చర్చియొక్క నమూన, మూడవ శతాబ్దం తరువాత నుండి చీకటి యుగం వరకు ఉన్న ఆ మద్య కాలంలో పరిణమించిన దానికి కంటే ఎంతో భిన్నంగా ఉండినది. తిరిగి ఈ సత్యాన్ని బాగుగా అర్థం చేసుకొండి: ***నాల్గవ శతాబ్దం వరకు ఏ చర్చి భవనం లేకుండెను. ఆ మొదటి మూడు శతాబ్దాల కాలంలో గనుక నీవు జీవించివుండినట్లైతే నీ పరిచర్య ఇప్పటి పరిచర్యకన్నా ఏవిధంగా భిన్నంగా ఉండేది?***

సంగ్రహముగా చెప్పాలంటే బైబిలులో సూచించే విధానాలకు ఎంత దగ్గరగా మనం అనుసరిస్తామో, అంత బాగా శిష్యులను తయారు చేయటం గురించి దేవుని ఉద్దేశ్యాన్ని నెరవేర్చిన వారమవుతాము. ఈ రోజు సంఘములలో శిష్యులను తయారు చేయుటకు ఎదురయ్యే పెద్ద ఆటంకం బైబిలు పరంగా లేని విధానాలు మరియు అలవాట్లనుండి వచ్చినది.

